


రాజధానిగా అమరావతికి చట్టపరమైన గుర్తింపు లభించడం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం. దీనిని సాకారం చేసిన సీఎం చంద్రబాబుగారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి, రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముగారికి, ప్రధాని నరేంద్ర మోదీగారికి, పార్లమెంట్లో ఈ బిల్లును సమర్థించిన రాజకీయ పార్టీల నేతలకు ధన్యవాదాలు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



శుక్రవారం 10.04.2026


INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 353 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# భూ రికార్డుల భద్రతకు చంద్రన్న హామీ





**2027 మార్చికి 1.12 కోట్ల పాస్ పుస్తకాల పంపిణీ**

**ఇక భూ రికార్డులు ఎవరూ తారుమారు చేయలేరు**

**1.37 లక్షల ఎకరాల ఇనాం భూముల్ని 22ఏ నుంచి తొలగింపు**

**ఆటో మ్యుటేషన్ తర్వాత నేరుగా ఇంటికే పాస్ పుస్తకం**

**మినీ గోవాగా సూర్యలంక బీచ్ అభివృద్ధి**

**సూరేపల్లి 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



**వేమూరు (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో భూ సమస్యలను లేకుండా చేసేందుకు ప్రభుత్వం పని చేస్తోందని, 2027 మార్చి నాటికి 1.12 కోట్ల పట్టదారు పాసుపుస్తకాలను పంపిణీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా అవినీతికి తావు లేకుండా పాసుపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. ఆటో మ్యుటేషన్ తర్వాత నేరుగా ఇంటికి పాస్ పుస్తకాలను పంపాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం సూరేపల్లి గ్రామంలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు. వేదికపై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. వారి సమక్షంలోనే పొలం వివరాలను అధికారులతో చదివి వినిపించారు అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పభుత్వంలో ప్రజల భూమిపై కన్నేసి కబ్జాలు చేశారు. ప్రశ్నించిన వారిని కట్టడి చేసేందుకు బ్లాక్ మెయిల్ చేశారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రతీ గ్రామంలో, ప్రతి ఇంటిలో భూ వివాదాలకు తెరలేపి భయానక వాతావరణం సృష్టించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపైనా జగన్ తన ఫోటో వేసుకున్నాడు. సరిహద్దు రాళ్లపైనా బొమ్మలు చెక్కించుకున్నాడు. ఇందుకోసం వందల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. వారు అధికారం నుంచి దిగిపోయినా పాపాలు, అక్రమాలు ఇంకా వెంటాడుతున్నాయి. అంతలా రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారు. ప్రజల ఆస్తులకు భద్రత, ప్రజల జీవితాలకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతీ నెల నేను స్వయంగా మిగతా 2లో...

## నేతన్నల ఇంట వెలుగులు

- ఉచిత విద్యుత్ తో నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు
- మగ్గం నేతన్నలకు రూ.720 లు, మరమగ్గం నేతన్నలకు రూ.1,860లు ఆదా
- ఈ నెల 15వ వరకు ఉచిత విద్యుత్ పథకానికి దరఖాస్తుల స్వీకరణకు గడువు
- గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి
- చేనేత, జౌళి శాఖ, విద్యుత్ అధికారుల సమన్వయ సమావేశంలో మంత్రి సవిత

3లో

## అంగన్‌వాడీలకు మహర్దశ

- 55,766 అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పెంపు
- పోషకాహారంతోనే చిన్నారుల ఉజ్వల భవిష్యత్
- అంగన్‌వాడీల రూపురేఖలు సమూల మార్పు
- గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- 185 కోట్లతో 130 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు
- ఆటపాటల ద్వారా విద్యాబోధన.. అంగన్‌వాడీల్లో ఐక్యూ పెంపునకు ప్రాధాన్యత
- మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మరియు గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

3లో

## రానున్న మరో మంచి చట్టం – పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ !

- పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడం అనివార్యం!
- పిల్లల్లో సృజనాత్మకత దెబ్బతినకుండా చట్టం రూపొందించండి
- దీనిపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం
- సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు
- మంత్రుల బృందం సమావేశంలో నారా లోకేష్ స్పష్టీకరణ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** సోషల్ మీడియాకు 13 సంవత్సరాల లోపు బాలలను దూరంగా ఉంచడంపై విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై ఉండవల్లి నివాసంలో మంత్రుల బృందం... సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు, మిగతా 2లో...

## పవిత్ర యాత్రకు సర్వం సిద్ధం

- హజ్ యాత్ర-2026 కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
- అధికార యంత్రాంగాన్ని ఆదేశించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్
- విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణానికి చర్యలు
- హజ్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన మంత్రి
- ఏపీ నుంచి హజ్ కు 2000 మంది ప్రయాణికులు




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి హజ్ – 2026 కి మొత్తం 2000 మంది యాత్రికులు బయలుదేరనున్నారని, అందులో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి ఏప్రిల్ 18 మరియు 19 తేదీలలో 352 మంది ప్రయాణికులు బయలుదేరనున్నారని, వారందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని మిగతా 3లో...

## అభివృద్ధి, ఆధ్యాత్మికతతో అంతర్వేది వర్ధిల్లాలి



- పవిత్ర క్షేత్రంలో తాగునీటి సమస్య ఉండకూడదు
- రాజోలు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్
- రూ.17.33 కోట్లతో అంతర్వేదిలో నిర్మించిన మంచినీటి పథకం ప్రారంభం
- రూ. 5 కోట్లతో ర్యాపిడ్ సాండ్ ఫిల్టర్ 6 ఎంఎల్ టీ నిర్మాణానికి శంకుస్థాపన

**అంతర్వేది(జర్నలిస్ట్ ఫైల్) :** 'ఏదైనా ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అక్కడ చేపట్టాల్సింది కేవలం నిర్మాణాలు మాత్రమే కాదు, అక్కడ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలి. మౌలిక వసతులు మెరుగుపరచి వారి జీవితాలకు భరోసా ఇవ్వాలి. భవిష్యత్తుపై నమ్మకం కలిగించాల'ని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మిగతా 2లో...

## జగన్ అడుగుపెట్టిన చోట విధ్వంసమే

- తండ్రి మృతిపైనా రాజకీయాలు చేసిన వ్యక్తి జగన్
- వివేకా హత్య వెనుక ఉన్న ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి
- తల్లి, చెల్లిని గౌరవించని వ్యక్తి రాష్ట్రాన్ని ఎలా గౌరవిస్తాడు?
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఫైర్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే వైఎస్ జగన్ రెడ్డి తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజల జీవితాలను, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని దెబ్బతీసిందని, ఆయన చేష్టల వలన పరిశ్రమలు పారిపోయాయని, యువతకు ఉద్యోగాలు లేక, రైతు కష్టానికి విలువ లేకుండా పోయిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో మీడియా సమావేశంలో వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేస్తూ, సంక్షేమం పేరుతో అప్పుల భారం పెంచి రాష్ట్రాన్ని ఆర్థికంగా జగన్ బలహీనపరిచారని మండిపడ్డారు. అభివృద్ధి అన్న మాట కేవలం మాటల్లోనే మిగిలిపోయిందని, నేలమీద మాత్రం విధ్వంసం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. పదవి కోసం కుటుంబాన్ని, సమాజాన్ని, రాష్ట్రాన్ని కూడా తాకట్టు పెట్టే వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. ఒక వ్యక్తి ప్రవర్తన వల్ల కుటుంబాలు ఎలా చీలిపోతాయో, సమాజంలో విభేదాలు ఎలా వస్తాయో, ప్రాంతాల మధ్య, కులాల మధ్య ఎలా చిచ్చు పెట్టొచ్చో జగన్‌ను చూస్తే అర్థమవుతుందని అచ్చెన్నాయుడు అన్నారు.

2014-19 మధ్య సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణయుగాన్ని చూసిందని, కానీ 2019లో ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ 2లో...

## ఏపీ పరిశ్రమల అభివృద్ధికి బీజేపీ పూర్తి సహకారం



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీయన్ మాధవ్

**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీయన్ మాధవ్ పేర్కొన్నారు. కృష్ణపట్నం పారిశ్రామిక స్మార్ట్ సిటీ (క్రిస్ సిటీ) ప్రాజెక్ట్‌ను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. మిగతా 2లో...

## అంతర్జాతీయ టూరిజం హబ్‌గా ఏపీ

**ముంబయి(జర్నలిస్ట్ ఫైల్) :** ఏపీ పర్యాటకంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేపట్టిన రెండు రోజుల ముంబయి పర్యటన దిగ్విజయంగా ముగిసింది. పర్యటనలో భాగంగా రెండో రోజు ముంబయిలోని గ్రాండ్ హయత్ హోటల్‌లో జరిగిన 21వ హోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్ సౌత్ ఏషియా (న×జూూా–2026) లో మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం పాల్గొని పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా కీలక చర్చలు జరిపింది.

దక్షిణాసియాలోనే అతిపెద్ద హాస్పిటాలిటీ ప్లాట్‌ఫారమ్ అయిన హోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్ సౌత్ ఏషియా వేదికగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అపారమైన అవకాశాలను మంత్రి దుర్గేష్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనువైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పారిశ్రామిక దిగ్గజాలైన అమర్ చిత్ర కథ, శ్రేమ్ గ్రూప్, అకార్, హయత్ హోటల్స్, బ్రిగేడ్ గ్రూప్, లెమన్ ట్రీ హోటల్స్, ది ఒబెరాయ్ గ్రూప్, ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ వంటి ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులతో మంత్రి దుర్గేష్ ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ పురోగతిలో



భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలను సమతుల్యంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తీరప్రాంత పర్యాటకం, ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌లను బలోపేతం చేయడంపై సుదీర్ఘంగా చర్చలు సాగాయి.

ఈ పర్యటనలో కీలక ఘట్టంగా ఆలివ్ గ్రూప్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా సుమారు రూ. 500 కోట్ల పెట్టుబడితో రాబోయే మూడేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 2,000కు పైగా గదులు పర్యాటకులకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇది రాష్ట్రంలోని మిడ్-స్కేల్, ఎక్స్‌పీరియన్షియల్ హాస్పిటాలిటీ రంగానికి కొత్త ఊపునిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. మిగతా 2లో...

## వైసీపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి కుమార్తె పెళ్ళికి బి ఎస్ మక్బుల్ అహమ్మద్ కు ఆహ్వానం



**తనకల్లు** ఏప్రిల్ 09 (జర్నలిస్ట్ ఫైల్) :
కదిరి వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్. మాక్బుల్ అహమ్మద్ కి తన కుమార్తె వివాహానికి ఆహ్వానం పలికిన తనకల్లు వైస్సార్సీపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి బుధవారం మక్బుల్ అహమ్మద్ స్వగృహం నందు తనకల్లు మండలం ఎగువ బత్తిన వారి పల్లి వైస్సార్సీపీ నాయకులు సానే. ప్రభాకర్ రెడ్డి తన కుమార్తె వివాహానికి (12-4-2026)ఆహ్వానం పలికారుఈకార్యక్రమంలో మండల కన్వీనర్ మబ్బు అశోక్ రెడ్డి గారు,నాయకులు నర్సింహా రెడ్డి పాల్గొన్నారు..

## ఐఐఐటీ జంక్షన్ వద్ద ట్రాఫిక్ మళ్లింపు

**సైబరాబాద్:** ఏప్రిల్ 09 (జర్నలిస్ట్ ఫైల్) :
సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని గచ్చిబౌలి ఐఐఐటీ జంక్షన్ వద్ద చేపడుతున్న మల్టీలెవల్ ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనుల కారణంగా బుధవారం నుంచి ఏడాది పాటు ఆ ప్రాంతంలో ట్రాఫిక్ మళ్లింపులు విధిస్తున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని, గచ్చిబౌలి జంక్షన్ నుంచి లింగంపల్లి వైపు వెళ్లే వాహనాలను ఐఐఐటీ జంక్షన్ నుంచి విప్రో జంక్షన్, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, నల్లగండ్ల మీదుగా మళ్లిస్తారని తెలిపారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, విప్రో జంక్షన్ నుంచి ఐఐఐటీ జంక్షన్ వైపు వచ్చే వాహనాలు విప్రో జంక్షన్ వద్ద నానక్‌రాంగూడ రోటరీ-2, ఓఆర్ఆర్ మీదుగా గచ్చిబౌలి జంక్షన్ చేరుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా లింగంపల్లి, హెచ్‌సీయూ నుంచి గచ్చిబౌలి, మెహదీపట్నం వైపు వెళ్లే వాహనాలను ఎస్ఎంఆర్/హెచ్‌సీయూ బస్ డిపో జంక్షన్ వద్ద మసీద్‌బండ, శ్రీరాంనగర్, బొటానికల్ జంక్షన్ మీదుగా మళ్లిస్తున్నట్లు వివరించారు. ఈ నిర్మాణ పనుల దృష్ట్యా ఐటీ ఉద్యోగులు, సామాన్య ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని కమిషనర్ కోరారు.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మధురానగర్, ఏప్రిల్ 09 (జర్నలిస్ట్ ఫైల్) :
తెలంగాణ రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ ఫోన్లను సరఫరా చేసింది. కాగా బుధవారం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గం లోని 140 మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది హాజరు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని ఆన్లైన్లో నమోదు చేయడానికి స్మార్ట్ ఫోన్ లను సక్రమంగా వినియోగించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర ప్రాజెక్ట్ సిడిపివో సల్వాజి నర్సింగారాణి, గంగాధర తాసిల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో రాము, అంగన్వాడి సూపర్వైజర్లు సంతోషి, రేణుక, సుధారాణి, మస్రత్, మిషన్ వాత్సల్య సామాజిక కార్యకర్త కవిత దేవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం సర్పంచ్ రాకేష్



**పెగడపల్లి** ఏప్రిల్ 09 (జర్నలిస్ట్ ఫైల్) :
జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మేక వెంకయ్య పల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ జీల రాకేష్ పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసం చేపించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శారద, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కుమారస్వామి, రాజు, పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికకు 19 దరఖాస్తులు



**రాయికల్,** (జర్నలిస్ట్ ఫైల్) :
రాయికల్ పురపాలక సంఘం కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌కు మంచి స్పందన లభించింది. చివరి తేదీ బుధవారం సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 19 దరఖాస్తులు అందినట్లు పురపాలక కమిషనర్ కీర్తి నాగరాజు తెలిపారు. వాటిలో జనరల్ విభాగానికి పురుషుల నుంచి 4, మహిళల నుంచి 4 దరఖాస్తులు అందగా, మైనారిటీ విభాగానికి పురుషుల నుంచి 6, మహిళల నుంచి 5 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## కస్తూర్బా పాఠశాల నిర్మాణ పనుల పరిశీలన - మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



జర్నలిస్ట్ ఫైల్గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న కస్తూర్బా పాఠశాల నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల వేగం పెంచాలని, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల భవనం నిర్మాణం సమయానికి పూర్తైతే విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందుతాయని పేర్కొన్నారు. అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పనులు ఆలస్యం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ రాజు నాయకులు సత్యనారాయణ, శేఖర్ రెడ్డి సంబంధిత అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్‌ను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

### నంద్యాలలో 1.86 లక్షల సమాధాన పత్రాల మూల్యాంకనం



**నంద్యాల ప్రతినిధి** ఏప్రిల్ 09 (జర్నలిస్ట్ ఫైల్) :
నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలోని ఎస్‌డీఆర్ స్కూల్‌లో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వాల్యుయేషన్ కేంద్రంలో జరుగుతున్న పనితీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ జిల్లాల నుండి మొత్తం 1,86,489 మంది విద్యార్థుల సమాధాన పత్రాలు నంద్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని డీఈఓ జనార్దన్ రెడ్డి కలెక్టర్‌కు నివేదించారు. ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియ కొనసాగనుందన్నారు. ఈ వాల్యుయేషన్ కార్యక్రమంలో 76 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 440 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 220 మంది స్పెషల్ అసిస్టెంట్లు పాల్గొంటూ, మొత్తం 14 గదుల్లో సమాధాన పత్రాల మూల్యాంకనం జరుగుతోందని డీఈఓ జనార్దన్ రెడ్డి వివరించారు. సమాధాన పత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మాత్రమే కాకుండా స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాల వద్ద కూడా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, కేంద్రాల్లో త్రాగునీరు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయా లేదా అన్న విషయాలను డీఈఓను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమాధాన పత్రాల మూల్యాంకనంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, కొట్టివేతలు లేకుండా అత్యంత జాగ్రత్తగా మార్కులు కేటాయించాలని ఎగ్జామినర్లకు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ డిటి శంకర్ ప్రసాద్, ఎంఈఓ బ్రహ్మ నాయక్ మరియు శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజన్ 2047 పై యంగ్ ప్రొఫెషనల్ సామూహిక చర్చ కార్యక్రమం



గిద్దలూరు, ఏప్రిల్ 09 (జర్నలిస్ట్ ఫైల్) :
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విజన్ 2047 డాక్యుమెంట్‌లోని పది సూత్రాలపై గిద్దలూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సామూహిక చర్చ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయి యంగ్ ప్రొఫెషనల్ మొహమ్మద్ ఫౌజాన్
అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజన్ @ 2047 లో పేర్కొన్న పది సూత్రాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడం అత్యంత అవసరం అని తెలిపారు.
ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు, నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్ ), ఇంధన వ్యయం నియంత్రణ వంటి అంశాల ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.
అలాగే ఇలాంటి చర్చ కార్యక్రమాలు ప్రజల్లో విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు.
చర్చలో భాగంగా కొత్త ప్రభుత్వ పథకాలు, పంచాయితీ కార్యదర్శుల ద్వారా ఇంటింటికీ నీటి పంపిణీ, గ్రామస్థాయి మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.
గ్రామంలో ప్రతి వ్యక్తి విజన్ @ 2047 లోని పది సూత్రాల ప్రాముఖ్యతను తెలుసుకునేలా పంచాయితీ కార్యదర్శులు చురుకుగా పనిచేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎంపీడీవో , డిప్యూటీ ఎంపీడీవో , పంచాయితీ కార్యదర్శులు, ఏపీఓ, CVAP యూనిట్ సభ్యులు మరియు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మూల్యాంకనం ముగింపు.. డీఈవోకు ఘన సన్మానం



**జగిత్యాల బ్యూరో** (జర్నలిస్ట్ ఫైల్) :
జగిత్యాల జిల్లా కేంద్రంలోని మౌంట్ కార్మెల్ స్కూల్‌లో ఈ నెల 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్న పదో తరగతి తెలుగు, హిందీ, గణిత సబ్జెక్టుల మూల్యాంకనం బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కె.రామును రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల స్వామి యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల రాజేంద్రప్రసాద్, జిల్లా హిందీ ఫోరం అధ్యక్షుడు కస్తూరి శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. గతేడాది రాష్ట్రంలోని ఏ జిల్లాలోనూ మూల్యాంకన రెమ్యునరేషన్ చెల్లించలేదని, అయితే జగిత్యాల జిల్లాలో డీఈవో ప్రత్యేక చొరవతో విడుదల చేసి జమ చేయించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెంపొందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో సూచించారు. స్పెషల్ అసిస్టెంట్ చాడ నీరజకు డీఈవో చేతుల మీదుగా పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీత అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ చంద్రకళ, ఎసీజీఈ నరేందర్, హిందీ ఏసీవో అనిత, హిందీ సీఈలు వసంతరావు, వంగపల్లి సంపత్, రవీందర్, రమణాచారి, మహమూద్, సయీద్ పాషా, జ్యోతిరాణి, నీరజ, బండి సుధాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## బి ఎన్ రెడ్డి నగర్‌లో వరుణ్ మోటార్స్ సర్వీస్ అండ్ బాడీషాప్ ఘనంగా ప్రారంభం




**బి ఎన్ రెడ్డి నగర్,** ఏప్రిల్ 09 (జర్నలిస్ట్ ఫైల్) :
బి ఎన్ రెడ్డి నగర్‌లో వాహనదారులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు వరుణ్ మోటార్స్ ఆధ్వర్యంలో మారుతీ సుజుకి ఆథరైజ్డ్ సర్వీస్ అండ్ బాడీషాప్ ఘనంగా ప్రారంభమైంది. ప్రఖ్యాత ఆటోమొబైల్ డీలర్ అయిన వరుణ్ మోటార్స్ సంస్థ, మారుతీ సుజుకి వాహనాల కోసం ఆధునిక సౌకర్యాలతో కూడిన సర్వీస్ సెంటర్ మరియు బాడీషాప్‌ను బి ఎన్ రెడ్డి నగర్‌లో ప్రారంభించింది. ఈ సర్వీస్ సెంటర్‌లో అత్యాధునిక పరికరాలతో నిపుణులైన సిబ్బంది సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.సి.రాజు, సి జి ఎమ్ కౌశిక్, తెలంగాణ సర్వీస్ బిజినెస్ హెడ్ బి.శ్రీనివాస్ హాజరై ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ...కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని, మారుతీ సుజుకి వాహనదారులకు వేగవంతమైన మరియు విశ్వసనీయమైన సర్వీసింగ్ అందించేందుకు ఈ సెంటర్ కీలకంగా నిలుస్తుందని, హైదరాబాదులో ఇది తమ 19వ బ్రాంచ్ గా పేర్కొన్నారు. ఈ నూతన సర్వీస్ సెంటర్ ప్రారంభించినందుకు వరుణ్ మోటార్స్ చైర్మన్ ప్రభు కిషోర్,ఎమ్ డి వాసుదేవ్ కి తమ అభినందనలు తెలియజేశారు. సర్వీస్ సెంటర్‌లో రెగ్యులర్ సర్వీసింగ్‌తో పాటు, బాడీ రిపేర్, పెయింటింగ్, ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ వంటి అన్ని సేవలు ఒకే చోట అందుబాటులో ఉండనున్నాయి. బి ఎన్ రెడ్డి నగర్ ప్రాంత ప్రజలకు ఈ కొత్త సర్వీస్ సెంటర్ మరింత సౌకర్యాన్ని అందించనుంది. ఈ కార్యక్రమం లో జనరల్ మేనేజర్ పి. ప్రసాద్ గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సంక్షేమమే మా ధ్యేయం- సైబరాబాద్ సీపీ రమేష్

- రాష్ట్రంలోనే అత్యంత పారదర్శకంగా నడుస్తున్న క్రెడిట్ సొసైటీగా ప్రశంస
- పోలీసు పిల్లల చదువుల కోసం రూ. 9.65 లక్షల స్కాలర్‌షిప్‌లు అందజేత
- సభ్యుల ఆర్థిక భద్రత కోసం సొసైటీ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయం
- ఐటీ నోటీసుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని సీపీ హామీ



(జర్నలిస్ట్ ఫైల్) **సైబరాబాద్:**
సైబరాబాద్ పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబాల సంక్షేమానికి పోలీసుశాఖ ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని సైబరాబాద్ సీపీ రమేష్ స్పష్టం చేశారు. బుధవారం కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మూడవ వార్షిక సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా ఈ సంస్థ అత్యంత పారదర్శకంగా, దిగ్విజయంగా నడుస్తోందని కొనియాడారు. సభ్యుల పొదుపు, ఆర్థిక భద్రత విషయంలో సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలను అభినందించిన సీపీ, సొసైటీకి వచ్చిన ఆదాయపు పన్ను నోటీసుల వ్యవహారాన్ని ఆర్థిక నిపుణుల సలహాలతో త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సెక్రటరీ రవికుమార్ మాట్లాడుతూ 1951లో కేవలం 10 రూపాయలతో ప్రారంభమైన ఈ సొసైటీ ప్రస్తుతం రూ. 100 కోట్ల టర్నోవర్‌కు చేరిందని వివరించగా, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ గత ఏడాది కాలంలో 681 మంది సభ్యులకు 8.5 శాతం వడ్డీతో రూ.43.09 కోట్ల రుణాలు అందించామని, అలాగే 105 మంది పోలీసు పిల్లలకు రూ. 9.65 లక్షల స్కాలర్‌షిప్‌లు, మరణించిన ఆరుగురు సభ్యుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున అంత్యక్రియల సాయం అందించడంతో పాటు నలుగురు సభ్యుల రూ. 9.87 లక్షల రుణాన్ని పూర్తిగా మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. కోశాధికారి మల్లేష్ ఈ ఏడాదికి 13 శాతం డివిడెండ్ ప్రకటించి తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు కోటి రెడ్డి, అన్నపూర్ణ, రితిరాజ్, ముత్యం రెడ్డి, శోభన్ కుమార్, సృజన కర్ణం, సంజీవ్, రంజన్ రతన్ కుమార్ మరియు కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ ప్రతినిధి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లోకి మురుగు నీరు చేరొద్దు-జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

- వాననీటి కాలువలు, సీవరేజ్ లైన్లను వేరువేరుగా నిర్మించాలని అధికారుల నిర్ణయం
- సిఎంసీ కమిషనర్ సృజనతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన



(జర్నలిస్ట్ ఫైల్) **సైబరాబాద్:**
చెరువుల్లోకి మురుగు నీరు చేరకుండా అడ్డుకోవాలని, వాననీటి కాలువలు, మురుగు కాలువలను వేర్వేరుగా నిర్మించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సీఎంసీ కమిషనర్ సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం వీరు జోనల్ కమిషనర్ హేమంత్‌తో కలిసి చిత్రపురి కాలనీ, ఖాజా కుంటా, నానక్ రామ్ గూడా ఎస్టీపీలు, నెక్నంపూర్ లోని ఇబ్రహీమ్ చెరువు వరకు చేపట్టిన పలు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మల్కం చెరువు నుంచి నెక్నంపూర్ వరకు బాక్స్ డ్రైన్, సీవరేజ్ ట్రంక్ మెయిన్ ల విస్తరణ పనులపై చర్చించి, వర్షాకాలంలో వాననీటి కాల్వల్లోకి మురుగు నీరు కలవకుండా శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతి చుక్క మురుగు నీటిని ఎస్టీపీలకు మళ్లించి శుద్ధి చేసిన తర్వాతే మూసీలోకి వదలాలని, శుద్ధి చేయని నీరు నదిలోకి చేరకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మురుగు నీరు వాననీటి కాల్వల్లో కలిసే ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలని, ఎస్టీపీల వద్ద శుద్ధి చేసిన నీటిని గార్డెనింగ్, నిర్మాణ రంగ అవసరాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు ప్రత్యేక ఫిల్లింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి సీజీఎంలు పద్మజ, సుజాత, సీఎంసీ చీఫ్ ఇంజినీర్ శ్రీ లక్ష్మి, ఇరిగేషన్ ఈఈ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల దేవస్థానాన్నిదర్శించుకున్న పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి



(జర్నలిస్ట్ ఫైల్) కడప జిల్లా కమలాపురం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుడు కొలువైన పవిత్ర తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉండాలని, కమలాపురం నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో కళకళలాడాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.

# ఏసీబీ వలకు రూ 2 లక్షలు లంచం తీసుకుంటున్న ఇన్ స్పెక్టర్ కనకయ్య,ఎస్సై సిద్దేశ్వర్ చికిన తిమింగలాలు

:రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 09 (జర్నలిస్ట్ ఫైల్) : ఏసీబీ వలకు రూ 2 లక్షలు లంచం తీసుకుంటున్న ఇన్ స్పెక్టర్ కనకయ్య,ఎస్సై సిద్దేశ్వర్ చికిన తిమింగలాలు అని రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు.బుధవారం శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔటో పోస్ట్ పోలీస్ స్టేషన్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించారు.రూ 2 లక్షలు లంచం తీసుకుంటున్న ఇన్ స్పెక్టర్ కనకయ్య,ఎస్సై సిద్దేశ్వర్ను రెడ్యండెడ్గా పట్టుకున్నారు.ఈ దాడులు మంగళవారం సాయంత్రం ప్రారంభమై అర్ధరాత్రి వరకు కొనసాగాయి.రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..కేరళకు చెందిన ఒక వ్యక్తి ఫేక్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ తో ప్రయాణించేందుకు ప్రయత్నిస్తూ ఇటీవల పట్టుబడ్డాడు.శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔట్పోస్ట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది.అతడిని రిమాండ్కు తరలించారు.జైలు నుంచి రిలీజ్ అయ్యాడు.ఈ నేపథ్యంలో అతడు ప్రతి ఆదివారం పోలీస్ స్టేషన్కు హాజరవుతున్నాడు.ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేయడానికి ఇన్ స్పెక్టర్ కనకయ్య,ఎస్సై సిద్దేశ్వర్ కలిసి బాధితుని నుంచి రూ.15 లక్షలు లంచంగా డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.. అదేవిధంగా బాధితుడి కుటుంబ సభ్యులను కూడా చార్జిషీట్లో చేరుస్తామని బెదిరించారు.తాను 15 లక్షలు చెల్లించలేనని తెలిపిన బాధితుడు,చివరకు రూ.5 లక్షలు ఇస్తానని పోలీసులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు.అనంతరం విషయం ఏసీబీ అధికారులకు తెలియజేయడంతో వారు పక్కా ప్రణాళికతో ఉచ్చు బిగించారు.మొదటి విడతగా మంగళవారం సాయంత్రం బాధితుడు రూ.2 లక్షలు నగదు తీసుకుని శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔట్పోస్ట్ పోలీస్ స్టేషన్కు వెళ్లగా,ఆ మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి ఇన్ స్పెక్టర్,ఎస్సైలను రెడ్యండెడ్గా పట్టుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.పూర్తిస్థాయిలో విచారణ చేయనున్నట్లు తెలిపారు.

# జెల్ పల్లి శ్రీరాం కాలనీలో మహిళ, బాలిక అదృశ్యం పోలీసులకు ఫిర్యాదు

(జర్నలిస్ట్ ఫైల్)



మహేశ్వరం ఏప్రిల్ 09 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జెల్ పల్లి పరిధిలోని శ్రీరాం కాలనీలో నివసిస్తున్న రాథ్లావత్ లక్ష్మణ్ (43),వృత్తి: మేస్త్రీ, తన భార్య మరియు కుమార్తె అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు ప్రకారం,లక్ష్మణ్‌కు ఇద్దరు భార్యలు ఉండగా,వారు సహోదరీలు. ఇద్దరూ పక్కపక్కనే ఉన్న ఇళ్లలో తమ పిల్లలతో వేరువేరుగా నివసిస్తున్నారు.లక్ష్మణ్ నెలనెలా ఒక్కో భార్య వద్ద నివసిస్తూ వస్తున్నారు.ప్రస్తుతం పెద్ద భార్య పార్వతి వద్ద ఉంటున్నారు.ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో పనివేళ ముగించుకుని ఇంటికి వచ్చిన లక్ష్మణ్,తన చిన్న భార్య ఇంటి తలుపు తెరిచి ఉండటాన్ని గమనించారు.ఇంట్లోకి వెళ్లి చూడగా చిన్న భార్య రాథ్లావత్ రాణి (30),వృత్తి:కూలి కనిపించకపోవడంతో పాటు ఇంటి సామాను కూడా లేకపోవడం గమనించారు.ఈ విషయంపై పొరుగువారిని అడగగా,రాణి తన కుమార్తె రిషిత (10)తో కలిసి ఇంటి సామాను సర్దుకుని ఆటోలో వెళ్లిపోయినట్లు తెలిపారు.తరువాత లక్ష్మణ్ తన భార్య మొబైల్‌కు సంప్రదించగా స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో,పరిసర ప్రాంతాలు మరియు బంధువుల వద్ద వెతికినా వారి గురించి సమాచారం లభించలేదు.అదృశ్యుల వివరాలు:రాథ్లావత్ రాణి వయస్సు 30 సంవత్సరాలు, ఎత్తు 5.2 అడుగులు, వర్ణం తెలుపు, ముఖం అండాకారం, భాషలు: తెలుగు, హిందీ, లంబాడి.రిషిత వయస్సు 10 సంవత్సరాలు, ఎత్తు 4 అడుగులు, వర్ణం తెలుపు, భాషలు: తెలుగు, లంబాడి.దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించి,తన భార్య మరియు కుమార్తెను గుర్తించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో వెల్జాల్ లో తై బజారు వేలం



(జర్నలిస్ట్ ఫైల్) :తలకొండపల్లి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో తై బజార్ సర్పంచ్ వానరాశి రాములమ్మ ఆధ్వర్యంలో వేలంపాట వెయ్యడం జరిగింది. 202627 ఆర్థిక సంవత్సరానికి గాను తైబజార్ (కూరగాయల సంత/వ్యాపార పన్ను వసూలు)చేసుకోవచ్చును.ఈ వేలం పాటలో తై బజార్ దక్కించుకోవడానికి చాలా మంది పోటీ పడ్డారు చివరికి తుపాకుల వెంకటయ్య 2,04,000 (రెండు లక్షల నాలుగువేల రూపాయలకు) తైబజార్ కొనుగోలు చెయ్యడం జరిగింది.యువ నాయకుడు వానరాసి వెంకటేష్ మాట్లాడుతు తై బజారు 2,04,000 రూపాయలకు తుపాకుల వెంకటయ్య వేలం పడడం జరిగింది.గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున అభినందనలు తెలుపుతూ నిబంధనలకు అనుకూలంగా తై బజార్ నగదు వసూలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శరత్ వార్డు సభ్యులు శేఖర్ యాదవ్,దూళ్ల శ్రీశైలం,సుభాన్,విజయ్ కుమార్,మాస్కి వెంకటయ్య కరోబార్ రవి, చంద్రకళ,నాయకులు యాదగిరి, రాజు,యుగేందర్,శేఖర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

: సీతా దయాకర్ రెడ్డి

- బాల్య వివాహ రహిత మండలంగా రఘునాథపాలెం : వేల్పుల విజేత

-- పోలియో రహిత జిల్లాగా ఖమ్మం : జిల్లా ఆరోగ్యశాఖ అధికారి రామారావు



ఖమ్మం, ఏప్రిల్ 09 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో బాల్య వివాహల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రఘునాథపాలెం మండలంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత అధ్యక్షతన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు, ఇతర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలతో బాలల సమస్యలను వెంటనే గుర్తించి తక్షణమే చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల విద్య హక్కు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, త్వరలోనే రఘునాథపాలెం మండలాన్ని బాల్య వివాహ రహిత మండలం గా అభివృద్ధి చేస్తామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. పోలియో రహిత జిల్లాగా ఖమ్మం జిల్లా ఉందని, ఆరోగ్యమైన బాలలను తయారు చేయడంలో వైద్య ఆరోగ్య శాఖ పనిచేస్తుందని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి రామారావు తెలిపారు.

# జీవితాన్ని తీర్చిదిద్దేది స్వయంకృషి...స్వీయ ప్రతిభ..

పుట్ట మధు పరిచయం కాకముందే ఆయన పేరుతో పరిచయముంది

- క్రీడాకారులు పుట్ట మధు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసుధనాచారి



మంథని/ మల్హర్, ఏప్రిల్ 09 (జర్నలిస్ట్ ఫైల్) : జీవితాన్ని తీర్చిదిద్దే ప్రధాన అంశాల్లో స్వయంకృషి..స్వీయ ప్రతిభ ముఖ్యమని, జీవితాన్ని అర్థం చేసుకుంటే అర్థం అవుతుందని తెలంగాణ తొలి శాసనసభాపతి, శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి అన్నారు. మల్హర్ మండలం కొయ్యూరులో స్వర్గీయ పుట్ట లింగమ్మ స్మారకార్థం పుట్ట మధన్న ఫ్రెండ్లీ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ స్థాయి పుట్ట మధన్న ప్రీమియర్ లీగ్ సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ , భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్‌లతో కలిసి ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు పుట్ట మధూకర్‌తో 12ఏండ్ల నుంచే పరిచయం ఉందని, కానీ అంతముందు పదేండ్ల క్రితమే ఆయన పేరుతో పరిచయం ఉందన్నారు. పుట్ట మధూకర్ అనే వ్యక్తి నిర్విరామమైన ప్లేయర్ అని అభివర్ణించారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు తరపున అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఒక పరమపవిత్రమైన కార్యక్రమాలని ఆయన అన్నారు. రాజకీయ నాయకుల వ్యక్తిగతమైన జీవితఅనుభవాలు పరిశీలిస్తే రకరకాల మనస్థత్వం కలవారు ఉంటారని, కానీ రాజకీయాన్ని సేవగా గెలుపు ఓటమిలకు అతీతంగా ప్రజల మధ్య ఉంటూ నా ప్రజలు అన్ని రంగాల్లో ముందుండాలని తపించే వాడే నిజమైన నాయకుడని, ఆ కోవకు చెందిన నాయకుడే పుట్ట మధూకర్ అన్నారు. క్రీడా రాజకీయ రంగాల్లో ఒకస్థాయికి ఎదిగిన వారు ఎవరి దయాదాక్షన్యాల మీద వచ్చిన వారు కాదని, స్వయంకృషి స్వీయ ప్రతిభతోనే ఎదిగిరాన్నది పుట్ట మధూ ఒక నిదర్శనమన్నారు. తల్లిలేని బిడ్డగా పుట్టుకతోనే ఆ బందం తెగిపోయిన వాళ్లు ఎన్ని రకాల క్షోభలను అనుభవించి తనను తాను చెక్కిన శిల్పంలా తయారు అవుతారని, అలాంటి శిల్పమే పుట్ట మధూకర్ అన్నారు. ప్రతి క్రీడాకారులు పుట్ట మధూకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఈసందర్బంగా పిలుపునిచ్చారు. ప్రతి క్రీడాకారులు తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలని, నీతి స్ఫూర్తి జీవితం అంటే ఏమిటనేది కొన్ని సందర్భాల్లో మాత్రమే నేర్చుకునే అవకాశం వస్తుందని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నవారే నిజమైన వ్యక్తులుగా నిలుస్తారన్నారు. 20ఏండ్లుగా ఈ ప్రాంతంలో పుట్ట మధు పాత్రలేని రాజకీయం ఉందా అని ప్రశ్నించారు ఒక్క వ్యక్తి సమాజాన్ని ఎంత గొప్పగా ప్రబావితం చేయవచ్చు అనేదానికి పుట్ట మధు నిదర్శనమన్నారు. అనేక ఏండ్ల క్రితం మనిషికి ఎంత టాలెంట్ ఉన్నా అద్భుతంగా ఎదగడానికి అనుకూలమైన వాతావరణం లేకుండెనని, కానీ ఈనాడు టాలెంట్ ఉంటే ప్రపంచ స్థాయిని శాసించే అవకాశాలు ఉన్నాయని, క్రీడాకారులు ఆ దిశగా ఎదుగాలని ఆయన ఆకాంక్షించారు.

ఐపీఎల్‌కు ధీటుగా ప్రీమియర్ లీగ్ నిర్వహించిండ్లు.....పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే మంథని

పదిహేడు రోజుల పాటు 12 టీంలతో పుట్ట లింగమ్మ స్మారకంగా అందరి సహకారంతో ఐపీఎల్‌కు ధీటుగా ఇక్కడ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహించారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మల్హర్ మండలం కొయ్యూరులో స్వర్గీయ పుట్ట లింగమ్మ స్మారకార్థం పుట్ట మధన్న ఫ్రెండ్లీ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ స్థాయి పుట్ట మధన్న ప్రీమియర్ లీగ్ సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తన తల్లి పేరున ఇంత గొప్పగా టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని, ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల్లో గెలిచిన వారు ప్రైజ్‌లు తీసుకువెళ్తే ఓడిన వారు మాత్రం మనసులు గెలుచుకుంటారని, వారి ఓటమి రేపటి గెలుపుకు నాంది అనేది గమనించాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

టీం వర్క్ ఉంటేనే గెలుపు సాధ్యం...జక్కు శ్రీహర్షిణీ రాకేష్, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్, భూపాలపల్లి

ఎక్కడైనా టీం వర్క్ ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని క్రికెట్ నేర్పిస్తుందని భూపాలపల్లి మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ అన్నారు.మల్హర్ మండలం కొయ్యూరులో స్వర్గీయ పుట్ట లింగమ్మ స్మారకార్థం పుట్ట మధన్న ఫ్రెండ్లీ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ స్థాయి పుట్ట మధన్న ప్రీమియర్ లీగ్ సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆమె సభాధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రీమియర్ లీగ్ అనేక కుట్రలను ఎదురించి పోరాడి ఫైనల్ మ్యాచ్‌ను పూర్తి చేసుకున్నామన్నారు. ఈ పోరాటం అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫైనల్ మ్యాచ్‌లో గెలిచిన పుట్ట మధన్న వారియర్స్ ప్రథమ, ఎంఎస్సార్ లియోస్ ద్వితీయ, రెబల్స్ టీం తృతీయ స్థానాల్లో నిలువగా వారికి బహుమతులను ముఖ్య అథితుల చేతులమీదుగా పంపిణీ చేశారు.

# సురక్షిత మాతృత్వమే సమాజ అభివృద్ధికి పునాది

: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం, ఏప్రిల్ 09 (జర్నలిస్ట్ ఫైల్) :ఆరోగ్యకరమైన తల్లి తోనే ఆరోగ్యవంతమైన కుటుంబం, బలమైన సమాజానికి పునాది అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాలలో మూడో రోజు సందర్భంగా జిల్లా స్థాయి సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం అనేది ఒక కుటుంబానికే కాకుండా మొత్తం సమాజ ఆరోగ్య స్థితిని ప్రతిబింబించే కీలక సూచిక అని అన్నారు. తల్లి ఆరోగ్యం మెరుగుపడితేనే శిశువుల ఆరోగ్యం, కుటుంబ స్థిరత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.మాతా-శిశు మరణాల తగ్గింపులో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి మంచి ఫలితాలు సాధించినప్పటికీ, ఇంకా మరింత మెరుగుదల అవసరమని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లాలో మాతా-శిశు ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని అన్నారు. హైరిస్క్ గర్భిణీలను తొందరగా గుర్తించడం, సమయానికి సరైన వైద్య సేవలు అందించడం ద్వారా మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి గర్భిణీని తొలి దశలోనే నమోదు చేయడం, క్రమం తప్పకుండా గర్భధారణ పరీక్షలు నిర్వహించడం, హీమోగ్లోబిన్, రక్తపోటు పరీక్షలు, అవసరమైన పోషకాహార సూచనలు ఇవ్వడం, ఐరన్ మరియు ఫోలిక్ ఆమ్ల మాత్రలు సమయానికి అందించడం తప్పనిసరి అని సూచించారు. రక్తహీనత, రక్తపోటు, గర్భకాల మధుమేహం వంటి సమస్యలను సబ్ సెంటర్, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలలో సమర్థంగా గుర్తించి చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో తల్లి-శిశు సేవలను విస్తరించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గర్భధారణ ప్రారంభ దశ నుంచి ప్రసవానంతర కాలం వరకు నిరంతర వైద్య సేవలు అందించడం అత్యంత కీలకమని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం, శిశు పోషణ, కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంపై చైతన్యం కలిగి ఉండాలని, ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని విశ్వసించి వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవం పొందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ ఏడాది చివరి నాటికి మాతృ మరణాలు, శిశు మరణాలను సున్నాకి చేరేలా కృషి చేయాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, క్రమం తప్పకుండా ఫాలో అప్ చేస్తూ సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డిసిహెచ్‌ఎస్ డా. రాజశేఖర్, అడిషనల్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. బి. చందు నాయక్, డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. వేణు మాధవ రావు, ప్రోగ్రాం అధికారిణి డా. బిందు శ్రీ, గైనకాలజిస్ట్ డా. యామిని, సైకియాట్రిస్ట్ ఎం.డి.



డా. సోహైల్, డా. చేతన్, పిల్లల వైద్యుడు, డా. షమా ఫిర్దౌస్, ఎం.డి. మెడిసిన్, డెమో సుబ్రమణ్యం, హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, ఖాదర్ బీ, దుర్గ, ఎన్.హెచ్.ఎం. డి.పి.ఎం. తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి

: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- అత్యాధునిక వసతులతో పోనేకల్లు లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను, క్షేత్రస్థాయిలో భవనాల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థలో ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు



అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులతో పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తసిక్తం అవుతున్న రోడ్లు

ఖమ్మం, ఏప్రిల్ 09 (జర్నలిస్ట్ ఫైల్): రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు ఎన్నడూ లేని విధంగా నిత్య కృత్యమవుతున్నాయి. ముఖ్యంగా ప్రధాన రహదారులలో అనునిత్యం ఎక్కడో ఒకచోట భారీ ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

ఇటీవల కాలంలో ట్రిపర్ ,లారీల వల్ల ఈ ప్రమాదాలు కారణం అవుతున్నాయి. ఈ నెల మొదటి వారంలో కారు ప్రమాదంలో భార్యాభర్తలు మరణించిన సంఘటనలు ఉన్నాయి. రెండు లారీలు వెనుక ముందు నుంచి కారు ఢీకొనటం వల్ల కుటుంబం మొత్తం ప్రమాదానికి లోనైపోయాయి.

మరో సంఘటనలో రోజువారీగా ఊరురా తిరిగి దుస్తులు, ఇతర వస్తువులు అమ్ముకొని జీవించే ఇద్దరు సోదరులను లారీ రూపంలో వచ్చి వారి మరణానికి కారణమయ్యాయి.

లారీలు వేగానికి మించి అడ్డదిడ్డంగా నడపటం వల్ల ఆర్టీసీ బస్సులను ఢీకొని ప్రయాణికులకు తీవ్ర గాయాలే కావటం కాకుండా మనం సైతం దెబ్బ తిన్న సంఘటన కూడా ఉన్నాయి.

ఇటీవల స్కూల్ బస్సులను ఢీకొన సంఘటనలో విద్యార్థులకు స్వల్ప గాయాలతో బయటపడ్డ అదృష్టం చోటు చేసుకుంది. ఎస్ఎస్సి పరీక్షలు రాసి వస్తున్న సమయంలో ఈ సంఘటన సంభవించడం జరిగింది పెద్ద ప్రమాదమే సంభవించకపోవడంతో స్వల్ప గాయాలతో బయటపడటంతో అది చదువు ఆటంకం కలగకుండా ఉండటం అదృష్టంగా చెప్పవచ్చు. ముఖ్యంగా ఈ ప్రమాద బారిన పడే వారు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులు చెప్పవచ్చు. వేగానికి మించి రాంగ్ సైడ్ లో వచ్చి ఎదురెదురుగా గుద్దుకొని మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయి.

ట్రాలీ ఆటోలు అతివేగం వల్ల కూడా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి వీరి వల్ల ఎందరో ప్రమాదంలో భారిన పడి ఆసుపత్రి పాలైన సంఘటనలు ఉన్నాయి. వీరి వేగాన్ని నియంత్రించాలి.

ముఖ్యంగా యువత ఇష్టానుసారంగా చుట్టుపక్కల చూడకుండా ఇతరులకు ప్రమాదాలు కలిగిస్తున్నారు. మరికొందరు ట్రాఫిక్ సిగ్నల్ పడకముందే అతివేగంగా వెళ్ళటం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి చాలామంది రూల్స్ పాటించకుండా అడ్డదిడ్డంగా అతివేగంగా రావటం వల్ల ప్రమాదాలు ఆస్కారం ఏర్పడుతుంది.

మరి కొన్నిచోట్ల గ్రానైట్ రాళ్లతో వెళ్లే లారీలకు రక్షణ ఉండటంవల్ల భయాందోళన గురు చెందుతున్నారు. ఆటోలు సైతం ప్రయాణికుల ఎక్కించే దశలో ఇష్టానుసారంగా రోడ్లపై ఆపడం సడన్ బ్రేక్ వేయడం. నిలిపివేయటం.

కొన్ని ప్రధాన రహదారులలో బ్యాంకుల వద్ద ఇష్టానుసారంగా ఆటో నిలిపివేయడం వల్ల ప్రజలతో ఎదుర్కొంటున్నారు. ఏది ఏమైనా జాతీయ రహదారులలో రోడ్డు ప్రమాదాలు ప్రజల ప్రాణాలను అరించి వేస్తున్నాయి.

రోడ్డు సైతం సాఫీగా లేకుండా గుంటలతో అతుకుల బ్యాచ్లతో దిబ్బలతో గుంటలతో నిండి ఉంటున్నాయి. ఇది కూడా ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి.

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకుగాను స్పీడ్ బ్రేకర్లు జీబ్రా లైన్స్ ఇటీవల కాలంలో వేయటం వల్ల కొంతవరకు నివారించినవారవుతున్నారు.

ముఖ్యంగా కొన్ని ప్రధాన కూడల్లులలో తప్పనిసరిగా అనునిత్యం ట్రాఫిక్ పోలీసులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

అందులో భాగంగానే ప్రధాన కూడలులలో ట్రాఫిక్ సిగ్నల్ లేని చోట ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# జనగణన 2027కు సన్నద్ధం



○ గణకులు, పర్యవేక్షకులకు ప్రత్యేక శిక్షణ ప్రారంభం

**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్):** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో జరగనున్న జనగణన 2027ను సమర్థవంతంగా నిర్వహించేందుకు గణకులు పర్యవేక్షకులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ శిక్షణ ఏప్రిల్ 9 నుండి 23 వరకు మంగళగిరిలోని వి.టి.జె.యం కళాశాలలో నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమీషనర్ అలీమ్ బాషా ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణలో పాల్గొన్న సిబ్బందికి మార్గదర్శకాలు అందించారు. ఆయన మాట్లాడుతూ జనగణన దేశాభివృద్ధికి కీలకమని, సేకరించే డేటా ప్రభుత్వ పథకాల రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి గణకుడు తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని సూచించారు. డిజిటల్ విధానాల్లో డేటా సేకరణ, సమాచారం గోప్యత, సమయపాలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలను సమర్థంగా పరిష్కరించేందుకు పర్యవేక్షకులు గణకులకు నిరంతరం మార్గనిర్దేశనం చేయాలని ఆయన సూచించారు. శిక్షణా కార్యక్రమంలో నిపుణులు ప్రశ్నావళి నిర్వహణ, గృహాల గుర్తింపు, డేటా నమోదు వంటి అంశాలపై ప్రాక్టికల్ అవగాహన కల్పించారు.

శిక్షణలో పాల్గొన్న సిబ్బంది ఈ కార్యక్రమం ద్వారా తమ పనితీరును మెరుగుపరచుకునే అవకాశం లభించిందని అభిప్రాయపడ్డారు. జనగణన 2027ను విజయవంతంగా పూర్తి చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, సెన్సస్ ఆఫీసర్ జగన్నాథ్ పూరి, నగరపాలక సంస్థ సిబ్బంది, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ ఎక్కి రౌడీ షీటర్ హల్చల్



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** అత్యంత వివాదాస్పదమైన వ్యక్తిగా ముద్రపడిన ఓ రౌడీ షీటర్ పోలీసులు వేధిస్తున్నారని, అక్రమ కేసులు పెట్టారని, నా ఫిర్యాదులు పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపిస్తూ సెల్ టవర్ ఎక్కి హల్చల్ చేశాడు. నాలుగు గంటల పాటు ఉత్కంఠ భరితంగా కొనసాగిన చర్చలు అనంతరం సెల్ టవర్ దిగిన ఘటన గురువారం జరిగింది. మంగళగిరి పట్టణానికి చెందిన గోలి రామాంజనేయులు గురువారం ఉదయం మంగళగిరి మండలం నవులూరు గోలి వారి తోట వద్ద ఓ సెల్ టవర్ పైకి ఎక్కి కిరోసిన్ బాటిల్ చేతిలో పట్టుకొని ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు, మంగళగిరి పట్టణ సీఐ కె వీరస్వామి సంఘటనా స్థలానికి చేరుకొని రామాంజనేయులతో చర్చించారు. ముందస్తు చర్యల్లో భాగంగా మంగళగిరి అగ్నిమాపక అధికారి వెంకట్ రెడ్డి అగ్నిమాపక వాహనంతో సెల్ టవర్ వద్దకు చేరుకున్నారు. నాపై అక్రమ కేసులు పెట్టారని, నాపై రౌడీషీట్ తొలగించాలని రామాంజనేయులు డిమాండ్ చేశారు. నాపై కేసులు తొలగించాలని, పోలీస్ అధికారులపై పలు ఆరోపణలు చేశాడు. పరిశీలన చేస్తామని హామీ ఇవ్వటంతో రామాంజనేయులు సెల్ టవర్ నుండి క్రిందకి వచ్చాడు. అనంతరం ఇంటికి పంపించారు. తొలుత తాడేపల్లి ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణా నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటానని హల్చల్ చేయగా పోలీసులు అడ్డుకొని పంపించి వేశారు. గతంలో మంగళగిరి పట్టణ రత్నాల చెరువులో దిగంబరంగా మహిళలను కులం పేరుతో దూషిస్తూ హల్చల్ చేసిన వీడియోలు అప్పట్లో సంచలనం రేకెత్తించాయి.

**ఆరోపణలు అవాస్తవం**

గోలి రామాంజనేయులు పై మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఆరు కేసులు ఉన్నాయని నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ తెలిపారు. రామాంజనేయులు ఆరోపణలు అవాస్తవమని తెలిపారు. వీటిలో రెండు ఎస్సీ ఎస్టీ కేసులు, హత్యాయత్నం కేసు, మహిళలపై దాడి కేసులు ఉన్నాయని తెలిపారు. మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ నమోదైనట్లు డిఎస్పి తెలిపారు.

# తలనీలాలు వేలంపాట ద్వారా మఠం ఆదాయం 87 లక్షలు



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు 2026 – 2027 సంవత్సరానికి గాను భక్తులు సమర్పించిన తలనీలాలు వసూలు చేసుకునే హక్కునకు వేలంపాట నిర్వహించగా 87 లక్షల రూపాయల ఆదాయం వచ్చినట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ వేలం పాట శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాములవారి అనుమతులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆర్ జె సి చంద్ర శేఖర్ అజాద్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ పర్యవేక్షణలో జరిగినట్లు ఆయన తెలిపారు.

# జనాభా లెక్కల సేకరణపై శిక్షణ



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనాభా లెక్కల సేకరణపై మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని తహసిల్దార్ కార్తీక్ ఎంపీడీవో రామచంద్రారెడ్డి లు ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో చేయవలసిన పనుల గురించి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్స్, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు అన్ని సౌకర్యాలు కల్పించాం

○ ఈ ఏడాది గన్నవరం నుంచి హజ్ యాత్రకు..

○ భోజన వసతి సౌకర్యాల విషయంలో ఎలాంటి లోటు లేదు

○ గన్నవరం సమావేశంలో మంత్రి ఫరూక్ , గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్




**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** హజ్ యాత్రికులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎండీ ఫరూక్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి సౌకర్యాలు కల్పించేందుకుగాను గురువారం విజయవాడలోని గన్నవరం వద్ద ఎస్ కన్వెన్షన్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ నజీజ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. హాజీలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు. తంలో హైదరాబాద్ నుంచి హజ్ యాత్రకు వెళ్లేవారని ఈ ఏడాది నుంచి గన్నవరం నుంచి వెళ్లేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింల సంక్షేమానికి పెద్దపేట వేసిందని తెలిపారు.

ఈనెల 18వ తేదీ నుంచి హజ్ యాత్రకు బయలుదేరుతారని, వీరి కోసం గన్నవరంలో భోజన వసతి సదుపాయాలు కల్పించామని తెలిపారు. హజీలు ప్రత్యేక ప్రార్థనలు చేసుకునేందుకుగాను ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. అజీలు బయలుదేరినప్పటి నుంచి వారి ప్రయాణ భద్రత సౌకర్యాల విషయంలో ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. మౌజన్లు, ఇమామ్ ల గౌరవ వేతనం గత ప్రభుత్వం పెండింగ్ పెడితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేసినట్లు వెల్లడించారు. అమరావతిలో హౌస్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని, దీనికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ముస్లింల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.

# పారిశుద్ధ్య పనుల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

○ నగర కమిషనర్ హెచ్చరిక

○ పారిశుద్ధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యంపై శానిటరీ ఇన్స్పెక్టర్ సస్పెండ్, ముగ్గురు కార్యదర్శులకు షోకాజ్...కమిషనర్ మయూర్ అశోక్



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** :గుంటూరు నగర ప్రజారోగ్య రక్షణలో కీలకమైన పారిశుధ్య నిర్వహణలో అధికారులు, కార్యదర్శుల నిర్లక్ష్యాన్ని సహించబోమని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరించారు. గురువారం బాలాజీ నగర్, ఎల్బీ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనుల తీరును పరిశీలించి, పారిశుధ్య పనులు సక్రమంగా జరగకపోవడంపై 3 వార్డ్ శానిటరీ ఇన్స్పెక్టర్ (ఇంచార్జి) బి.రాజేశ్వరిని విధుల నుండి సస్పెండ్, 16, 18, 19 సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులు సాగర్, ఏసమ్మ, హనుమాన్ సింగ్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య పనుల్లో ప్రజలు సంతృప్తి చెందేలా, పనితీరు మెరుగుపరుచుకోవాలని ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, ప్రజారోగ్య అధికారులు మరియు సచివాలయ కార్యదర్శుల పనితీరులో ఆశించిన మార్పు రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలాజీ నగర్ రాజీవ్ గృహకల్ప మెయిన్ రోడ్ చెత్త కుప్పలు, డ్రైన్ లో మురుగు పారుదల లేకుండా ఉండడం, సచివాలయ కార్యదర్శులు పిన్ పాయింట్ ప్రోగ్రాం ప్రకారం క్షేత్ర స్థాయిలో పనులు చేయించకపోవడం, డివిజన్ లో బాధ్యతాయుతంగా పారిశుధ్య పనులను పర్యవేక్షణ చేయడంలో ఇన్స్పెక్టర్ నిర్లక్ష్యంపై ఇన్స్పెక్టర్ ని విధుల నుండి సస్పెండ్, కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. ఇప్పటికే శ్రీనగర్ ప్రాంతంలో ఇన్స్పెక్టర్, కార్యదర్శులకు షోకాజ్ లు జారీ చేసినా విభాగ పనితీరు మెరుగుదల లేదని, ఇక నుండి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం చేయడం, కార్మికుల నూరు శాతం హాజరుపై ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు వహిస్తున్న నిర్లక్ష్యానికి వారే భాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. డిప్యూటీ కమిషనర్లు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, ఎవరైనా పనితీరు సరిగా లేకుంటే చర్యలకు సిఫార్స్ చేయాలని ఆదేశించారు. వార్డ్ ల వారిగా భవన నిర్మాణ వ్యర్థాలు శనివారం నాటికి క్లియర్ చేయాలన్నారు. బాలాజీ నగర్ రాజీవ్ గృహ కల్ప వద్ద జరుగుతున్న డ్రైన్ వర్క్ వేగం చేపట్టాలని, నిర్మాణ అనంతరం వ్యర్థాలను సదరు కాంట్రాక్టరే తొలగించాలని డిఈఈకి స్పష్టం చేశారు. త్రాగునీటి సరఫరా సమయాల్లో క్లోరిన్ తో పాటు, అమ్మోనియా నైట్రేట్ పరీక్షలు చేయాలని, కలుషిత నీటి సరఫరా జరిగితే సంబందిత ఎమినిటి కార్యదర్శితో పాటు ఏఈ, డిఈఈలు భాధ్యత వహించాలన్నారు.

పర్యటనలో ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్, డిఈఈ హనీఫ్, ఇంజినీరింగ్, ప్రజారోగ్యాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# డిజిటల్ విధానంలో జన గణన చేపట్టాలి : జిల్లా డిఆర్ఓ




**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** :జనాభా గణన పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి అన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు జన గణనపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఫిరంగిపురం, మేడికొండూరు మండలాల్లో డిఆర్ఓ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న తొలి జనాభా గణనగా ప్రత్యేకత సంతరించుకుందన్నారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు ప్రజలకు స్వీయ గణన అందుబాటులో ఉంటుందన్నారు. స్వీయ గణన ద్వారా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పక్కాగా ధృవీకరించాలని స్పష్టం చేశారు.

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2027 జనాభా గణన ) రెండు దశల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొదటి దశగా ఇండ్ల జాబితా మరియు గృహ గణన నిర్వహించాలని చెప్పారు. ఇందులో ప్రతి ఇంటి వివరాలు, గృహ పరిస్థితులపై సమాచారం సేకరించడం జరుగుతుందని అన్నారు.

రెండవ దశగా జనాభా గణన చేపట్టడం జరుగుతుందని అన్నారు.

ఎన్యూమరేటర్లు తమ స్మార్ట్‌ఫోన్లలో ప్రత్యేక మొబైల్ యాప్‌లను ఉపయోగించి వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. మొదటి దశకు సంబంధించి అవసరమైన అన్ని ప్రాథమిక ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు, ఫీల్డ్ ట్రైనర్లను ఎంపిక చేసి, వారికి తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందని, మండలాలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో ఎన్యూమరేషన్ బ్లాకులు గుర్తించి, వాటికి అనుగుణంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరిగిందని చెప్పారు. ఎంపికైన సిబ్బందికి ఏప్రిల్ 9 నుండి నెలాఖరు వరకు నాలుగు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణలో ఫీల్డ్ స్థాయిలో డేటా సేకరణ విధానం, మొబైల్ యాప్ వినియోగం, పరిధుల గుర్తింపు, ల్యాండ్‌మార్కుల గుర్తింపు, డేటా భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# భావి తరాల మానసిక ఆరోగ్యానికి పునాదులు వేద్దాం

○ గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పిలుపు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** :భావి తరాల మానసిక ఆరోగ్యానికి పునాదులు వేద్దామని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పిలుపునిచ్చారు. పోషణ పఖ్వాడ పక్షోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు, ముఖ్యంగా ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల మానసిక ఆరోగ్యం మెరుగుదల థీమ్ తో పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పక్షోత్సవాలు ఏప్రిల్ 9 నుండి 23వ తేదీ వరకు జరుగుతుందని చెప్పారు. పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఘనంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఇందులో అన్ని శాఖలను సమన్వయం చేయాలని, ప్రజా ప్రతినిధులను సైతం భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఆరు సంవత్సరాల చిన్నారులలో మానసిక ఆరోగ్యం పెంపుదలకు అవసరమగు అన్ని కార్యక్రమాలు చేపట్టాలని, ముఖ్యంగా స్క్రీన్ టైం బాగా తగ్గించాలని అన్నారు. తల్లిదండ్రులు చిన్నారులతో ఎక్కువ సేపు సమయం గడపడం, బంధువులు, స్నేహితులతో బంధుత్వాలను పిల్లలకు తెలియజేసి వారితో మంచి స్నేహభావం పెరుగుటకు

అవకాశం కల్పించడం, ఆటపాటల వైపు దృష్టి మరల్చటం వంటి కార్యక్రమాల ద్వారా స్క్రీన్ టైం కు దూరంగా పెట్టవచ్చని చెప్పారు. బంధుత్వాల వలన మానసిక ఆరోగ్యం పెరుగుతుందని, యుక్త వయసులో

చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండగలరని చెప్పారు. బంధుత్వాలు, కుటుంబ వ్యవస్థ ప్రోత్సాహం ఉండటం వలన డిప్రెషన్ వంటి అంశాలకు లోను కాకుండా ఉండగలరని చెప్పారు. పక్షోత్సవాల్లో భాగంగా తల్లిదండ్రులకు, ప్రజలకు పోషకాహార విలువలు, పోషకాహార వంటలు చేయడం, రంగోలి, రక్తహీన తగ్గించడం అంశాల పట్ల పోటీలను నిర్వహించడం వలన అవగాహన కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత కాలంలో న్యూక్లియర్ ఫ్యామిలీస్ ఏర్పడడమే కాకుండా తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగ నిర్వహణకు వెళ్లడంతో చిన్నారులు ఒంటరిగా ఉండాల్సిన పరిస్థితు లు ఏర్పడు తున్నాయని, ఇటువంటి పరిస్థితుల నుండి వారి భావోద్వేగాలను కాపాడుటకు తల్లిదండ్రులు ఎక్కువ సమయం కేటాయించవలసిన అవసరం ఉందని సూచించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన మాట్లాడుతూ ఏప్రిల్ 9 నుండి 23వ తేదీ వరకు జరిగే పోషణ పఖ్వాడ కార్యక్రమంలో చిన్నారులు స్క్రీన్ కు దూరంగా ఉండటం, మంచి బంధుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రాసెస్డ్ ఆహారానికి దూరంగా ఉంచడం వంటి అంశాల పట్ల గ్రామ, మండల, ఐసిడిఎస్ ప్రాజెక్టు స్థాయిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవిఖనస శ్రీనివాస ట్రస్ట్ మజ్జిగ పంపిణీ



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** వేసవి దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా ప్రతి గురువారం దాతల సహకారంతొ మజ్జిగ పంపిణీ చేయడం ముదావహమని, ధార్మిక వేత్త, కోట వెంకట రామ్మోహన గుప్త,శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. పురపాలక సంఘం వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ఆయా కూడళ్ళలో, దాతల సహకారంతొ, చలివేంద్రాలు ఏర్పాటు చేసిన క్రమంలొ, బాలాజీరావు పేట పంటకాలువ రోడ్, రైస్ మిల్ సెంటర్ లో, పురపాలక సంఘ స్థల ఆవరణలొ, శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్, ఆద్వర్యంలొ, ఏర్పాటు చేసిన చలివేంద్రంలొ, గురువారం గోలి సోమశేఖర్ వితరణతొ, ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ధార్మిక వేత్త, కోట వెంకట రామ్మోహన గుప్తా ఆత్మీయ అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వేసవి దాహార్తిని తీర్చేందుకు, భగవదనుగ్రంతొ,మజ్జిగపంపిణీ సేవకు తోడ్పడిన సోమశేఖర్ కు అభినందనలు తెలిపారు, ట్రస్ట్ వ్యవస్థాపక అద్యక్షులు ఆర్వీ కిరణ్ కుమార్ మాట్లాడుతు ఆధ్యాత్మిక సేవయే పరమావధిగా ఏర్పడిన, శ్రీ విఖనసశ్రీనివాస ట్రస్ట్ ద్వారా, సామాజిక సేవగా, మానవసేవయే, మాధవ సేవగా చలివేంద్రం ద్వారా రక్షిత మంచినీటి, పంపిణీని, వేసవికాలం మొత్తం కొనసాగిస్తామని, ప్రతి గురువారం దాతల వితరణతొ మజ్జిగ పంపిణి చేస్తామన్నారు. కల్యాణ వెంకటేశ్వర ఆలయ నిర్మాణ లక్ష్యంతొ, ఆధ్యాత్మిక సేవలు ప్రతి శనివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలొ గోలి సోమశేఖర్, లలిత కుమారి, కోట లీలా సత్యనారాయణ గుప్త అంబటి శ్రీనివాసరావు, గుడివాడ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన ప్రసాదశాలను పరిశీలించిన మఠాధిపతి శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం అన్నదాన సత్రం నందు మధ్యాహ్నం సమయంలో ఆకస్మికంగా వెళ్లి తనిఖీ చేసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాములవారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు నాణ్యమైన రుచికరమైన భోజనాలు అందుతున్నాయా లేదా అని అన్నదాన సత్రానికి వచ్చిన భక్తులను అడిగి తెలుసుకున్నారు. అన్న సత్రం నందు భక్తుల కోసం ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాలను అన్నింటినీ కూడా స్వామివారు స్వీకరించడం జరిగినది.

అనంతరం మఠాధిపతులు భక్తులకు మరింత రుచికరమైన భోజనాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# గ్రామ మౌళిక సదుపాయిల కల్పన పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



○ తహశీల్దార్ కెవి. గోపాలకృష్ణ

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల పరిపాలన ప్రారంభమైన నేపథ్యంలో, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, పారిశుధ్య పనితీరు విషయంలొ,తమ పరిధిలో ఉన్న పంచాయతీలలో మెరుగైన సేవలు అందిస్తామని పెదరావూరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, తహసిల్దార్ కెవి గోపాలకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని పెదరావూరు గ్రామంలో, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, తహసిల్దార్ కేవీ గోపాలకృష్ణ గురువారం ఉదయం 7 గంటలకే, గ్రామంలో మౌలిక సదుపాయాలు, పారిశుధ్య పనితీరుపై క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజల ద్వారా పలు అంశాలు తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన పారిశుధ్య మస్యలపై స్పందించారు. గ్రామంలో ప్రజలు వ్యర్థాలను ఇష్టానుసారం వేయకుండా, డస్ట్ బిన్ ల ద్వారా పంచాయతీ పారిశుధ్య విభాగానికి అందించాలని సూచించారు. పలుకూడళ్ళలొ వ్యర్థాలు గుట్టలుగా ఉండడాన్ని చూసి, ఆ వ్యర్థాలు వేస్తున్న దెవరో తెలుసుని, డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మురుగునీటి పారుదల విషయంలో, సైడ్ కాలువలను పరిశీలించారు.

సైకిల్ పై గ్రామంలో తిరుగుతూ, తమ దృష్టికి వచ్చిన సమస్యకు కారణం ఎవరనే విషయంపై, ఆరా తీశారు. గ్రామంలోని, చిన్న పల్లె, పెద్దపల్లె ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న, పారిశుధ్య పనితీరును మెరుగుపరిచేందుకు పంచాయతీ సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు, మండలంలోని నాలుగు గ్రామపంచాయతీలకు, ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్నట్లు తెలిపారు. తన పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీల, పనితీరును మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, మెరుగైన పారిశుధ్య విషయంలో, ప్రజలను చైతన్యవంతం చేయడం లక్ష్యంగా ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. తాహసిల్దార్ గోపాలకృష్ణ వెంట, గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## అరణ్ములలో బీజేపీకి అనుకూలంగా ఓటర్ల తీర్పు



○ బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జ్ వల్లూరు జయప్రకాశ్ నారాయణ

**నేషనల్ డెస్క్(జర్నలిస్ట్ ఫైల్) :** కేరళంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో అరణ్ముల నియోజకవర్గంలో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని అరణ్ముల నియోజకవర్గం పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ వల్లూరు జయప్రకాశ్ నారాయణ విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ అభ్యర్థి, మాజీ మిజోరం గవర్నర్ కుమ్మనం రాజశేఖరన్ స్పష్టమైన మెజారిటీతో గెలుస్తారని ఆయన తెలిపారు.

గురువారం పోలింగ్ అనంతరం మీడియాతో మాట్లాడిన జయప్రకాశ్ నారాయణ, అరణ్ములలో ఓటర్ల అభిప్రాయం పూర్తిగా బీజేపీకి అనుకూలంగా ఉందన్నారు. ప్రచారం మొత్తం కాలంలో ప్రజల మద్దతు స్పష్టంగా కనిపించిందని పేర్కొన్నారు.

ఈసారి క్రైస్తవ ఓటు బ్యాంక్ విభజన బీజేపీకి అనుకూలంగా మారిందని ఆయన విశ్లేషించారు. సంప్రదాయంగా యూడీఎఫ్‌కు మద్దతు ఇస్తున్న ఓటర్లు విభజించడంతో ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుందని అభిప్రాయపడ్డారు.

అదేవిధంగా హిందూ ఓటర్ల ఐక్యత కూడా బీజేపీకి బలంగా మారిందన్నారు. ముఖ్యంగా నాయర్ వర్గం, ఎస్సీ హిందూ ఓటర్లు పెద్దఎత్తున బీజేపీ అభ్యర్థికి మద్దతు తెలిపినట్లు వెల్లడించారు. ఇది అరణ్ములలో చారిత్రాత్మక మార్పుగా పేర్కొన్నారు.

శబరిమల ఆలయానికి సమీపంలో ఉన్న ఈ నియోజకవర్గంలో కుమ్మనం రాజశేఖరన్ పోటీ చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుందని తెలిపారు. ఈసారి అరణ్ములలో విజయం సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రతిపక్ష ఓటు విభజనతో పాటు హిందూ ఓటర్ల ఏకీకరణ బీజేపీకి అనుకూలంగా మారిందని, అరణ్ముల ప్రజలు ఇప్పటికే తమ నిర్ణయం తీసుకున్నారని జయప్రకాశ్ నారాయణ స్పష్టం చేశారు.

## మంత్రి కొండపల్లిని కలిసిన సీఐఐ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** సీఐఐ ఏపీ ఛాప్టర్ సభ్యులు గురువారం రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపీ సీఐఐ ఛైర్మన్, అపెక్స్ సొల్యూషన్ ఐటీ కంపెనీ అధినేత సరణం నరేంద్రకుమార్, సీఐఐ వైస్ ఛైర్మన్ డాక్టర్ జి. సాంబశివరావుతో పాటు సీఐఐ ఏపీ ఛాప్టర్ హెడ్ రాజేష్ మంత్రిని కలిసి పలు విషయాలు చర్చించారు. ఎంఎస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో మూడేళ్ల కాలంలో10 వేల మంది ఎస్‌హెచ్‌జీలకు శిక్షణ ఇచ్చేందుకు ఎంవోయూ కుదుర్చుకున్నట్టు సీఐఐ సభ్యులు తెలిపారు. అలాగే పారిశ్రామిక ఉద్యోగాల కల్పనకు కూడా సీఐఐ ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకున్నట్టు కూడా వారు మంత్రికి తెలిపారు. ఇప్పటికే నాలుగు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ( స్కిల్లింగ్ సెంటర్స్) ద్వారా మూడు వేలమందికి శిక్షణ ఇస్తుండగా.. మరో నాలుగు కేంద్రాల ఏర్పాటు కోసం ప్రతిపాదించినట్టు సీఐఐ సభ్యులు తెలిపారు.

## 16 నుండి స్వీయ గణన సదుపాయం



○ గుంటూరు జిల్లా కలెక్టర్ వెల్లడి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** జనాభా గణనలో భాగంగా ప్రజలకు స్వీయ గణన సదుపాయం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. జనాభా గణనపై జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమం మండలాల్లో గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ గణన అందుబాటులో ఉంటుందన్నారు. స్వీయ గణన ద్వారా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పక్కాగా ధృవీకరించాలని స్పష్టం చేశారు.

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2027 జనాభా గణన రెండు దశల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొదటి దశగా ఇండ్ల జాబితా మరియు గృహ గణన నిర్వహించాలని చెప్పారు. ఇందులో ప్రతి ఇంటి వివరాలు, గృహ పరిస్థితులపై సమాచారం సేకరించడం జరుగుతుందని అన్నారు. రెండవ దశగా జనాభా గణన చేపట్టడం జరుగుతుందని అన్నారు. పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న తొలి జనాభా గణనగా ప్రత్యేకత సంతరించుకుందన్నారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్యూమరేటర్లు తమ స్మార్ట్‌ఫోన్లలో ప్రత్యేక మొబైల్ యాప్‌లను ఉపయోగించి వివరాలను నమోదు చేస్తారని చెప్పారు.

మొదటి దశకు సంబంధించి అవసరమైన అన్ని ప్రాథమిక ఏర్పాట్లు ప్రారంభమయ్యాయన్నారు. మాస్టర్ ట్రైనర్లు, ఫీల్డ్ ట్రైనర్లను ఎంపిక చేసి, వారికి తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందని, మండలాలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో ఎన్యూమరేషన్ బ్లాకులు గుర్తించి, వాటికి అనుగుణంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లను నియమించామని, ఎంపికైన సిబ్బందికి ఏప్రిల్ 9 నుండి నెలాఖరు వరకు నాలుగు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ శిక్షణలో ఫీల్డ్ స్థాయిలో డేటా సేకరణ విధానం, మొబైల్ యాప్ వినియోగం, పరిధుల గుర్తింపు, ల్యాండ్‌మార్కుల గుర్తింపు, డేటా భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాలో జనాభా గణన విజయవంతంగా పూర్తి చేయుటకు తోడ్పడాలని చెప్పారు. ప్రజలందరికీ జనాభా గణన కార్యక్రమంపై సమాచారం అందించి, విజయవంతం కావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఈ నెల 11న జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి : మంత్రి సవిత

○ పూలే జయంతి రాష్ట్ర పండుగగా అధికారిక నిర్వహణ

○ విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం నిర్వహణ : మంత్రి సవిత



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఈ నెల 11న బడుగుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతబ్ది జయంతి ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పూలే జయంత్యోత్సవం నిర్వహించనున్నామన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా విద్య, దళిత, బడుగు వర్గాల హక్కుల కోసం, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని ధారపోశారన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారన్నారు. ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతిని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించనున్నట్లు వెల్లడిం చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి పూలే జయంత్యోత్సవం నిర్వహించనున్నామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు ఏలూరు జిల్లా హనుమాన్ జంక్షన్ కు చెందిన శిల్ప కళాకారులు రూపొందించిన జ్యోతిరావు పూలే విగ్రహ నమూనాలను తన క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత పరిశీలించారు. వాటిని రూపొందించిన కళాకారులను మంత్రి అభినందించారు. ఈ సమావేశంలో పలువురు కార్పొరేషన్ చైర్మన్లు నందం అబద్ధయ్య, మల్లె ఈశ్వరరావు, ఎర్రిబోతు రమణరావు, వీరంకి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు మహమ్మారిపై పోరాటం... దండి మార్చ్ యాత్ర



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో పెరుగుతున్న మత్తు, మారకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు "దండి మార్చ్ 2.0" పేరుతో అవగాహనా యాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ యాత్రలో భాగంగా గుంటూరులో నిర్వహించే సభకు స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు అందజేశారు అని ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగం కన్వీనర్ వుల్లూరి శ్రీలలిత పేర్కొన్నారు.

రోజురోజుకీ మత్తు మహమ్మారి దేశవ్యాప్తంగా, ముఖ్యంగా యువతలో విస్తరిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద యూనివర్సిటీలు నుంచి చిన్న స్థాయి కళాశాలలు, పాఠశాలల వరకు ఈ ప్రభావం కనిపిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సైకిల్ యాత్ర రూపంలో "దండి మార్చ్ 2.0" చేపట్టినట్లు చెప్పారు.

ఈ నెల 6న తిరుపతిలోని ఎస్వి యూనివర్సిటీ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర నెల్లూరు, ఒంగోలు, బాపట్ల మార్గంగా ఏప్రిల్ 13న గుంటూరు జిల్లాకు చేరుకోనుంది. అనంతరం విశాఖపట్నం వరకు కొనసాగి, గీతం యూనివర్సిటీలో నిర్వహించే సదస్సుతో ముగుస్తుందని వివరించారు. గుంటూరు జిల్లాలోని వడ్లమూడిలో విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల, ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో అవగాహనా సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చేత వాల్ పోస్టర్ ఆవిష్కరించి ఆహ్వాన పత్రికలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ నెలాఖరులో విజయవాడలో జరిగే దండి మార్చ్ 2.0 కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని వుల్లూరి శ్రీలలిత తెలిపారు.

## మున్సిపల్ పాఠశాలల్లో నాన్-టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

○ ప్రభుత్వానికి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి



**గుంటూరు అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మున్సిపల్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో నెలకొన్న నాన్-టీచింగ్ సిబ్బంది కొరత సమస్యను తక్షణమే పరిష్కరించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు గుంటూరు రీజియన్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్జేడీ బి. లింగేశ్వర్ రెడ్డిని గురువారం ఆయన కార్యాలయంలో కలిసి ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించింది.

జీవో నెంబర్ 84 ప్రకారం మున్సిపల్ పాఠశాలల సూపర్‌విజన్, పరిపాలనా బాధ్యతలను స్కూల్ ఎడ్యుకేషన్ విభాగానికి బదిలీ చేసే సమయంలో పలు అంశాలను ప్రస్తావించారని, ముఖ్యంగా మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, 2022 నుంచి ఇప్పటి వరకు అమలు కాలేదని వారు తెలిపారు. దీంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆర్జేడీ దృష్టికి తీసుకెళ్లారు.

అలాగే పాఠశాలల్లో నాన్-టీచింగ్ సిబ్బంది రిటైర్ అయిన తర్వాత ఆ పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ బాధ్యతలు స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం పరిధిలోకి వచ్చాయని చెప్పి పోస్టుల భర్తీపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఖాళీల భర్తీపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

ఇక పలు పాఠశాలల్లో డే వాచ్‌మెన్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు లేకపోవడం వల్ల పరిపాలనలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని, వెంటనే నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఇదిలా ఉండగా, 10వ తరగతి స్పాట్ వాల్యూయేషన్‌కు సంబంధించిన సమస్యలను కూడా ప్రతినిధులు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన ఆర్జేడీ, ఇప్పటికే ఎక్కువ సమస్యలు పరిష్కరించామని, సర్వర్ పనితీరు మెరుగుపడిందని తెలిపారు. కొత్త విధానం ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు సహజమని, రాబోయే రోజుల్లో ఎలాంటి అంతరాయాలు ఉండవని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి. సాయి విశ్వనాథ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సిహెచ్ పినాకపాణి, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ పి. లలిత బాబు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎన్. వేణుగోపాల్, గుంటూరు నగర అధ్యక్షుడు కె.వి. రాఘవులు, ఉపాధ్యక్షుడు టి. రవి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేను కలిసిన డా. కిలారు దిలీప్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కేరళంలో గురువారం ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో, కొంగడ్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంపై సమగ్ర విశ్లేషణను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేరళ ఎన్నికల ఇన్‌చార్జ్ వినోద్ తావ్డేకు ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్, కొంగడ్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ డా. కిలారు దిలీప్ వివరించారు.

బీజేపీ కేరళం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో, నియోజకవర్గంలో చేపట్టిన ప్రచార కార్యక్రమాలు, క్షేత్రస్థాయి కృషి, పార్టీ సంస్థాగత పరిస్థితి, భవిష్యత్తులో బలోపేతానికి అవసరమైన చర్యలపై డా. దిలీప్ సమగ్ర నివేదికను అందించారు. అలాగే కార్యకర్తల్లో కనిపిస్తున్న ఉత్సాహం, ఓటర్ల అభిప్రాయ మార్పులు, పోలింగ్ ధోరణులు, అంచనా ఫలితాలపై కూడా స్పష్టమైన వివరాలను వెల్లడించారు.

డా. దిలీప్ సమర్పించిన నివేదికపై వినోద్ తావ్డే సానుకూలంగా స్పందిస్తూ, లోతైన విశ్లేషణతో కూడిన ఈ ఫీడ్‌బ్యాక్ పార్టీకి దిశానిర్దేశం చేయడంలో ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. ఎన్నికల సమయంలో క్షేత్రస్థాయిలో చేసిన కృషిని ప్రశంసిస్తూ, కార్యకర్తల నిబద్ధతను కొనియాడారు.

ఉన్నత నాయకత్వం నుంచి లభిస్తున్న ప్రోత్సాహం, మార్గదర్శనం తమకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని డా. దిలీప్ తెలిపారు. భవిష్యత్తులో మరింత బలమైన పార్టీ నిర్మాణంతో "వికసిత కేరళం" లక్ష్య సాధన దిశగా కట్టుబడి పని చేసేందుకు స్థానిక బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

## మత విద్వేషాలకు కాంగ్రెస్ కుట్ర



○ ఖర్గే వ్యాఖ్యలు దేశానికి అవమానం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి షేక్ బాజీ

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఒక సమావేశంలో మాట్లాడిన ఖర్గే, నమాజ్ చేస్తున్న సమయంలో ముందు నుంచి పాము వస్తే దాన్ని అడ్డుకునేందుకు నమాజ్ ఆపి చర్యలు తీసుకుంటారని ఉదాహరణగా పేర్కొంటూ, అదే తరహాలో ఆర్ఎస్ఎస్, బీజేపీ వారిని కూడా చూడాలని వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరుగుతోంది.

ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన మాట్లాడుతూ, ఖర్గే వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమని, హింసను ప్రేరేపించేలా ఉన్నాయని పేర్కొన్నారు.

"దేశ సమైక్యతను కాపాడాల్సిన బాధ్యత ఉన్న జాతీయ నాయకుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. మతాల మధ్య విభేదాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం పూర్తిగా అనుచితం" అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచీ మత, కుల రాజకీయాలను ప్రోత్సహిస్తూ సమాజాన్ని విభజించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.

ఖర్గే తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఫ్యాప్టో మలి దశ ఉద్యమం తీవ్రతరం



○ స్పాట్ మూల్యాంకన కేంద్రాల్లో నిరసనలు విజయవంతం

**కర్నూలు (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫ్యాప్టో మలి దశ ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. ఈ క్రమంలో గురువారం కర్నూలు ఎ.క్యాంప్‌లోని మాంటిస్సోరి పాఠశాలలో ఉన్న స్పాట్ మూల్యాంకన కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ ఎం. మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ జనరల్ జి. భాస్కర్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉదయం నుంచే నల్ల బ్యాడ్జీలు ధరించి తమ డిమాండ్లను నినదించారు.

ఈ సందర్భంగా ఫ్యాప్టో రాష్ట్ర కో-చైర్మన్, ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాశ్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిటీని నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర స్థాయిలో ఆమరణ నిరాహార దీక్షలకు దిగేందుకు సిద్ధమని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని మూల్యాంకన కేంద్రాల్లో ఈ నిరసనలు కొనసాగుతున్నాయని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం మరింత ఉద్ధృతం అవుతుందని తెలిపారు.

ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి. హృదయ రాజు మాట్లాడుతూ ఈ నెల 25, 26, 27 తేదీల్లో విజయవాడలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏలు విడుదల, సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపులు, కారుణ్య నియామకాలు వంటి అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయకపోవడం వల్ల పరిపాలనలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని, ఎంఈవోలకు స్పష్టమైన విధుల పట్టిక విడుదల చేయాలని కోరారు. అలాగే ఎగ్జామినేషన్, స్పాట్ మూల్యాంకన విధుల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా జిల్లా అధికారులకు అధికారం ఇవ్వాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ఇన్-సర్వీస్ ప్రమోషన్లపై ఆంక్షలు విధించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి 250 మంది విద్యార్థులకు ఒక ఫిజికల్ డైరెక్టర్ పోస్టును మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం ఎంఎటీఎస్‌లుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని ఫ్యాప్టో నాయకులు పేర్కొన్నారు. నిరసన అనంతరం ఫ్యాప్టో నాయకులు జిల్లా విద్యాధికారిని కలిసి గత సంవత్సరం మూల్యాంకన బకాయిలను వెంటనే చెల్లించాలని, ప్రస్తుత మూల్యాంకనానికి సంబంధించిన పారితోషికాన్ని పనులు పూర్తయ్యగానే విడుదల చేయాలని కోరారు. మూల్యాంకన కేంద్రాల్లో సౌకర్యాలు మెరుగుపర్చాలని విజ్ఞప్తి చేయగా, అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## 2030 నాటికి హెచ్ఐవీ, క్షయ వ్యాధుల నిర్మూలన కృషిలో భాగస్వాములు కావాలి

○ రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలీలా శ్రీ వాత్సవ పిలుపు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** 2030 నాటికి దేశంలో హెచ్ఐవీ/ఎయిడ్స్, క్షయ, మీజిల్స్, రుబెల్లా వంటి వ్యాధుల నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పుణ్య సలీలా శ్రీ వాత్సవ వెల్లడించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళగిరిలోని వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయంలో గురువారం సాయంత్రం ఉన్నతాధికారులతో సమావేశమై రాష్ట్రంలో వైద్య పథకాల అమలు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమ్యూనికబుల్ డిసిజెస్ కంటే ఎక్కువగా నాన్-కమ్యూనికబుల్ వ్యాధులు దేశంలో ఎక్కువవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. వీటిని నియంత్రించేందుకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతూనే ఉండాలని పేర్కొన్నారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వంటి కారణాలవల్ల జబ్బులు పెరుగుతున్నాయన్నారు. అలాగే వ్యర్థ పదార్థాల తొలగింపులో కూడా జాగ్రత్తలు అవసరమని, లేకుంటే మలేరియా వంటి వ్యాధులు పెరుగుతున్నాయన్నారు. వాటర్‌క్వాలిటీ టెస్టులు నిరంతరం జరుపుతుండడం ద్వారా కలరా, డయేరియ, ఇతర వ్యాధులు ఎక్కువ కాకుండా ఉంటాయని పేర్కొన్నారు. బ్లడ్ బ్యాంకుల నిర్వహణ తీరును శాఖాపరంగా తనిఖీలు జరుపుతుండాలని పేర్కొన్నారు క్యాన్సర్ వ్యాధులు, ట్రామాకేర్ సేవల విస్తృతికి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. వ్యాధుల విస్తృతిని ముందుగానే పసిగట్టి ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. యూజీ, పీజీ వైద్య విద్యలో సీట్ల పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అధికారులను కోరారు. దీనికి ముందు వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ రాష్ట్రంలో అమలుచేస్తున్న సంజీవిని పథకం, 108, 104 సేవలు, మెడెక్ ఛాలెంజ్ విధానం కింద ప్రవేశపెట్టిన కొత్త ఇన్నోవేషన్స్ అమలు గురించి వివరించారు. ఈ సమయంలో పుణ్య సలీలా శ్రీ వాత్సవ జోక్యం చేసుకుంటూ ఇన్నోవేషన్ల అమలుకు ఐసీఎంఆర్ ఆమోదం పొందాలని, తద్వారా భవిష్యత్తులో అవసరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని వెల్లడించారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ పథకాల అమలు తీరు పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467